teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

## పబ్లిక్ హాలీడేగా బీఆర్ అంబేద్కర్ జయంతి

**ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఏప్రిల్ 14న సెలవుదినం**

న్యూ ఢిల్లీ, మార్చి 28 (తీన్మార్ న్యూస్): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతిని పబ్లిక్ హాలీడేగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఏప్రిల్ 14న ప్రభుత్వ సెలవుదినంగా అధికారికంగా నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేసింది. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన శాశ్వత కృషికి గుర్తింపుగా ప్రభుత్వం సెలవుదినాన్ని పాటించాలని నొక్కి చెప్పింది. ఈ మేరకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 2025 ఏప్రిల్14 (సోమవారం) భారతదేశం అంతటా పారిశ్రామిక సంస్థలు సహా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించాలని నిర్ణయించినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా లో ప్రకటించారు.




ములుగు | సంపుటి : 03 | సంచిక : 314 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 29 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# సర్కార్ సంచలన నిర్ణయం

## అటెండర్ నుంచి ఐఏఎస్‌ల వరకు 6,729 మంది తొలగింపు

- తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- నెలాఖరుకల్లా ప్రక్రియ పూర్తి కావాలని సీఎస్ ఆదేశాలు
- ఈ నిర్ణయంతో ఉద్యోగులు, నిరుద్యోగుల్లో నెలకొన్న ఆశలు
- గ్రూప్ 1 నుంచి గ్రూప్ 4 వరకు పెరగనున్న ఉద్యోగ అవకాశాలు
- సీనియర్ ఉద్యోగులకు దక్కనున్న ప్రమోషన్లు



తెలంగాణలో అటెండర్ నుంచి ఐఏఎస్‌ల వరకు 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఓవైపు నిరుద్యోగులకు గ్రూప్ 1 నుంచి గ్రూప్ 4 వరకు ఉద్యోగ అవకాశాలు రానుండగా మరోవైపు సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కనున్నాయి.

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రభావం అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు

మిగతా 2 లో



## బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలి

- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, మార్చి 28(తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు

మిగతా 2 లో

## ఉగాది రోజే ప్రారంభంకానున్న సన్నబియ్యం పంపిణీ


- పేదల జీవితాల్లో రానున్న విప్లవాత్మక మార్పు
- రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హుజూర్‌నగర్‌నుంచి ఉగాది పండుగ రోజే ప్రారంభించిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

మిగతా 2 లో



## మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితా మరోసారి ప్రధాని టాప్




- సెకండ్, థర్డ్ ప్లేస్‌లో అమిత్ షా, జైశంకర్
- తొమ్మిదో స్థానంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ
- 28వ స్థానంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- 14వ ప్లేస్‌లో చంద్రబాబు, 73వ స్థానంలో పవన్ కల్యాణ్
- 92వ స్థానంలో అల్లు అర్జున్, రోహిత్ శర్మకు 48వ స్థానం
- మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు దక్కని చోటు
- ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఐఈ-100 జాబితా రిలీజ్

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితా రిలీజైంది. వరుసగా మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ టాప్ పొజిషన్‌లో నిలిచారు. జవహర్ లాల్ నెహ్రూ తర్వాత మూడో సారి కేంద్రంలో పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాదరణ

మిగతా 2 లో



## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం

- కేసులను ప్రత్యేక దర్యాప్తు బృందంకు బదిలీ చేయనున్న సర్కార్

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులన్నింటినీ ప్రత్యేక దర్యాప్తు బృందంకు బదిలీ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం

మిగతా 2 లో


## ప్రభుత్వపాలనపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**నగరాభివృద్ధి అభాగ్యంగా మారిందని విమర్శలు**



హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ 15 నెలల కాంగ్రెస్ పాలనలో

మిగతా 2 లో



## పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం షాక్

**ప్రతిపాదనలను వెనక్కి పంపిన కేంద్రం**

02



## అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహా ఏర్పాటుకు సహకరించాలి

**మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ని కలిసిన ఎమ్మెల్సీ కవిత**

## ఏప్రిల్ 27న వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

- సభ నిర్వహణకు ప్రారంభమైన ఏర్పాట్లు
- సభ నిర్వహణ అనుమతికై కాజీపేట ఏసీపీకి దరఖాస్తు



04



## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ, అవినీతి పార్టీలే

- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే విజయం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు చేసిన బీజేపీ నేత లక్ష్మణ్

.. వివరాలు 2లో



## వేసవి దృష్ట్యా ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

- నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు
- సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష

02

# సర్కార్ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఉండనుంది. ముఖ్యంగా మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, కన్సల్టెంట్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ట్రాన్స్కో, జెన్కో డైరెక్టర్లు ఈ జాబితాలో ఉన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలని అవసరమైతే కొత్త నోటిఫికేషన్ జారీ చేసి మళ్లీ నియామకాల అవకాశాన్ని పరిశీలించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. ఈ ఉత్తర్వులు అందిన వెంటనే మున్సిపల్ శాఖ 177 మంది ఉద్యోగులను వెంటనే తొలగించింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్ వర్క్స్, మెట్రో రైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీఏ విభాగాలలోని ఉద్యోగులను కూడా తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు వంటి అనేక స్థాయిల్లో ఉన్న ఉద్యోగులపై ప్రభావం చూపనుంది. తెలంగాణ ప్రభుత్వం ఇతర శాఖల్లో కూడా తొలగింపుల చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. విద్యుత్ శాఖలో మరికొందరు డైరెక్టర్లను తొలగించే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖలో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగుల తొలగింపు జరిగింది. పోలీసు శాఖలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలోనే తొలగింపులు జరిగాయి.



రెవెన్యూ, దేవదాయ, ఆర్అండ్‌బీ, విద్యాశాఖ, బీసీ సంక్షేమం, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు వంటి కీలక విభాగాల్లో మార్పులు ఉండవచ్చు.

ప్రభుత్వ చర్యతో ఉద్యోగ నియామకాల కోసం ఆరు వేలకుపైగా కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్ నుంచి గ్రూప్ ఫోర్ వరకు కొత్త నోటిఫికేషన్లపై చర్చ జరుగుతోంది. కాంట్రాక్టుపై కొనసాగుతున్న కారణంగా పదోన్నతులు ఆలస్యమయ్యాయని ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా ఉత్తర్వులతో ఉద్యోగులకు పదోన్నతుల అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రభుత్వం పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6729 మంది ఉద్యోగులను తొలగించినప్పటికీ అత్యవసరంగా 100 మందికి మాత్రమే తిరిగి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు ఎన్వీఎస్ రెడ్డికి తిరిగి అవకాశం ఇవ్వచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గనుంది. కాంట్రాక్టు ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. పదోన్నతులు నిలిచిపోవడంపై ఉద్యోగుల నుంచి వచ్చిన అసంతృప్తిని తొలగించేందుకు వీలయ్యే అవకాశం కూడా ఉంది. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులను ఒక్కసారిగా తొలగించడంపై ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. మొత్తానికి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం అటు ఉద్యోగ నియామకాలపై ఇటు రాజకీయ పరిణామాలపై దీర్ఘకాలంలో ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# ఉగాది రోజే ప్రారంభంకానున్న సన్నబియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి

పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్‌తో కలిసి మాట్లాడుతూ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసే రేషన్ బియ్యం చాలా మంది లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని, దొడ్డు బియ్యం కావడంతో డీలర్ల నుంచి బ్లాక్‌లో అక్కడక్కడా అమ్మకాలు చేయడం జరుగుతుంది. ఏటా రూ. 7వేల కోట్ల నుంచి రూ. 8వేల కోట్ల విలువైన బియ్యం దుర్వినియోగం అవుతుందన్నారు. తెలంగాణలో దాదాపు 3.10 కోట్ల మంది ప్రయోజనం పొందాలనే లక్ష్యంతో రాష్ట్ర జనాభాలో 85 శాతం మందికి ప్రయోజనం ఉంటుందన్నారు. అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్నబియ్య అందుతుంది. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద సంఖ్యలో జనాబాకు ఇంత పెద్ద సంక్షేమ పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దీనిని సామాజిక న్యాయం కోసం ఒక నమూనాగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవడానికి వీలుగా డ్రా సిస్టం అందుబాటులోకి తెస్తున్నామని వెల్లడించారు. ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు కావాలన్నా అర్హతను బట్టి మంజూరు చేస్తామని, కొత్తగా ఫిజికల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కార్డు ఉన్నా లేకున్నా లబ్ధిదారుల అర్హుల జాబితాలో పేరు ఉంటే సన్న బియ్యం ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇస్తున్నామన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు నాటికి 89 లక్షల 73వేల 708 కార్డులు ఉండేవని, గత పదేళ్ళలో 49వేల 479 కొత్త కార్డులు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులుండగా 2.85 కోట్ల లబ్దిదారులు రేషన్‌సరుకులు తీసుకున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ మాత్రమే ఉంటదని చిప్ ఉండదని స్పష్టం చేశారు. రేషన్ కార్డుపై ప్రధాని ఫొటోపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, 30 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రభుత్వం చేయబోతోందని తెలిపారు. దీంతో కార్డుల సంఖ్య కోటికి పెరుగుతుందని, మొత్తం లబ్దిదారులు సంఖ్య 3.10 కోట్ల పెరుగుతుందన్నారు. కొత్తకార్డులు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు(బీపీఎల్) త్రివర్ణ కార్డులు జారీ చేస్తామని, దారిద్ర్య రేఖకు ఎగువ ఉన్నవారికి (ఏపీఎల్) గ్రీన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు.

### పీడీఎస్‌బియ్యం కోసం రూ. 10, 665 కోట్లు ఖర్చు :

ప్రస్తుతం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సంయుక్తంగా రూ. 10,665 కోట్లు ఖర్చు చేస్తున్నాయని, కేంద్రం రూ. 5,489.5 కోట్లు, రాష్ట్రం రూ. 5,175.5 కోట్లు భరిస్తుందన్నారు. కొత్త లబ్ధిదారులను చేర్చుకున్న తర్వాత, మొత్తం ఖర్చు రూ.13,523 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. రాష్ట్ర వాటా రూ.8,033 కోట్లకు పెరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2,858 కోట్లు ఉంటుందన్నారు. పేదల ప్రయోజనాల దృష్ట్యా ఈ ఖర్చును భరించడానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని చెప్పారు. దశలవారీగా, పప్పు, ఉప్పు వంటి ఇతర ముఖ్యమైన వస్తువులను పంపిణీకి కూడా జరుగుతుందని, అదే సమయంలో, ప్రభుత్వం రేషన్ డీలర్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. వారి కమీషన్లు ఇప్పటికే పెంచామని, వారు విక్రయించగల ఇన్వెంటరీని విస్తరించడానికి, తద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి డెలివరీ గొలుసులో వారి పాత్రకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలి

మొదటి పేజీ తరువాయి



తదితర అంశాలపై, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బీహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కడా తాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు సమాచారం అందిస్తూ, ఇప్పటికే పంజాగుట్ట, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదై ఉన్నాయని స్పష్టం చేశారు. నెలలుగా పెద్ద దందాగా మారిన బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, ఇప్పటివరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులన్నింటినీ సమగ్ర దర్యాప్తు కోసం సిట్ కు బదిలీ చేస్తున్నట్లు కోర్టుకు తెలిపింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఇప్పటివరకు 11 మంది ప్రముఖ సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఈ ప్రముఖులు బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేయడమే కాకుండా, ప్రజలను ప్రలోభపెట్టి గట్టి ఆర్థిక నష్టాలకు గురిచేశారన్న ఆరోపణలతో ఈ కేసులు నమోదయ్యాయి. మరోవైపు, మియాపూర్ పోలీస్ స్టేషన్లో టాలీవుడ్ అగ్రహీరోలు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ప్రభావశీలులపై కేసులు నమోదయ్యాయి. వీరంతా ఈ యాప్స్‌ను ప్రచారం చేసి ప్రజలకు తప్పుదారి పట్టించారన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులను సిట్ కు బదిలీ చేయడం ద్వారా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కోట్లాది రూపాయలు తిరుగుతున్నట్లు సమాచారం. ఈ కేసులపై సమగ్ర విచారణ అనంతరం నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. స్తుతం ఈ కేసులపై విచారణ కొనసాగుతోంది. సిట్ దర్యాప్తు ముగిసిన తర్వాత, దీనికి సంబంధించి మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై న్యాయస్థానం ఏ మేరకు స్పందిస్తుందనేది ఆసక్తిగా మారింది.

# ప్రభుత్వ పాలనపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



మొదటి పేజీ తరువాయి

అభాగ్యంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49% తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41% క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్దాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. జాగో తెలంగాణ జాగో! అంటూ తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి, హైదరాబాద్ నగరాభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై కేటీఆర్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం షాక్

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చింది. మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ ప్రతిపాదనలు పంపింది. కాగా ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్రం వెనక్కి పంపింది. కృష్ణా నదీజలాల వినియోగంపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం కోర్టులో ఉందనే కారణాన్ని ఎత్తి చూపుతూ తెలంగాణ అభ్యర్థనను నిరాకరించింది. కృష్ణా ట్రిబ్యునల్-2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని జలశక్తిశాఖ పేర్కొంది. కోర్టు వివాదం నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం పంపిన ప్రాజెక్ట్ టెక్నో ఎకనమిక్ రిపోర్టును పరిగణలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తిశాఖ తేల్చి చెప్పింది. దీంతో ఎంతోకాలంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా దక్కుతుందని ఎదురు చూసిన తెలంగాణకు మరోసారి నిరాశే ఎదురైంది.

# వేసవి దృష్ట్యా ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు. మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలని అన్నారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ, అవినీతి పార్టీలే



తెలంగాణ బ్యూరో, మార్చి 27 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తెలంగాణ బీజేపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ కుటుంబ, అవినీతి పార్టీలే అని విమర్శించారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఆయా స్థానాల్లో బీజేపీదే విజయం అని జోస్యం చెప్పారు. ఇక నుంచి రాష్ట్రంలో బీజేపీ గెలుపులను ఎవరూ ఆపలేరు అని కీలక ప్రకటన చేశారు. అంతేకాదు బీసీల్లో ముస్లింలను చేర్చడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ఏప్రిల్‌లోగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయలేక విపక్ష నేతలపై విమర్శలు, ఆరోపణలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల్లో ఎవరికీ పరిపాలనలో అవగాహన లేదని అన్నారు. ఆర్బీఐ నుంచి అప్పులు వస్తేగాని రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇదిలా ఉండగా పార్టీలో కొత్త-పాత, బీసీ-ఓసీ ఈక్వేషన్స్‌మధ్య అధ్యక్షుడి పోటీ నడుస్తోందని పార్టీ లీడర్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రిగా రెడ్డి ఉన్నందున ఆ వర్గానికి ఎంత వరకు అధ్యక్ష పదవి ఇస్తారనే సందేహాన్ని పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం, మిగిలిన వర్గాలకు కూడా న్యాయం చేయడం అవసరమని ఉద్దేశంతో బీసీలకు ఇవ్వవచ్చుని విశ్లేషిస్తున్నారు. కీలకమైన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరవుతారని ఆ పార్టీ కేడర్‌తో పాటుగా నాయకులు, ఇతర పార్టీల నేతలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితా మరోసారి ప్రధాని టాప్

మొదటి పేజీ తరువాయి




తగ్గకుండా చేసిందని నివేది తెలిపింది. రెండో స్థానంలో అమిత్ షా, మూడో స్థానంలో కేంద్రమంత్రి జైశంకర్, నాలుగో స్థానంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసద్దుదీన్ ఒవైసీ, ఐకానిక్ స్టార్ అల్లుఅర్జున్ కు జాబితాలో చోటు దక్కింది.

### 28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఈ 100 లో 28 వస్థానంలో నిలిచారు. గతంలో ఆయన స్థానం 38గా ఉండేది. పది ర్యాంకులు మెరుగు పడటం విశేషం. 2021లో టీపీసీసీ చీఫ్‌గా నియమితులైన తర్వాత పార్టీలో అసంతృప్తిని ఎదుర్కోవడంతోపాటు వర్గపోరుతో కూడిన కాంగ్రెస్ పార్టీని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయంవైపు నడిపించారని ఈ నివేదిక పేర్కొన్నది. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను ఓడించి ఆ పార్టీకి షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి బయటివ్యక్తి అని కనిపించినప్పటికీ ఆ విమర్శలన్నింటినీ దాటుకుని పార్టీని విజయతీరంవైపు నడిపినట్లు ఈ రిపోర్టు తెలిపింది. ఆరు గ్యారెంటీల హామీ అమలు ఆయన ముందున్న ప్రధానమైన సవాలు అని పేర్కొంది ఐఈ-100 నివేదిక. యాక్టివ్ అవుతున్న బీజేపీని ఎదుర్కోవడం ఆయనకు సవాలు అని తెలిపింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీని గెలిపించుకోవాల్సి ఉందని సూచించింది.

### 14వ ప్లేస్ చంద్రబాబు, పవన్ కు 73ర్యాంకు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు కు జాబితాలో 14వ స్థానం దక్కింది. వైసీపీని ఓడించేందుకు కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు, 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకొని విజయం సాధించారని తెలిపింది. గత ఏడాది జాబితాలో కనిపించని చంద్రబాబు ఈ సారి ఏకంగా 14వ ప్లేస్‌లో నిలవడం విశేషం. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్రప్రదేశ్2047ను అమలు చేయడం, సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొన్నది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతేడాది ఈ జాబితా చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు.

### కేసీఆర్, జగన్‌కు దక్కని చోటు

జాబితాలో తెలంగాణ, ఏపీ తాజా మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు చోటు దక్కలేదు. బీహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 86, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి. ఇటీవల ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ స్థానం సాధించడం విశేసం

### బన్నీకి 92, రోహిత్ శర్మకు 48

పుష్ప-2 సినిమాతో ప్రపంచ స్థాయిలో సత్తా చాటిన అల్లు అర్జున్ కు ఈ జాబితాలో 92వ స్థానం దక్కడం విశేషం. బన్నీ మినహా మిగతా టాలీవుడ్ నటులెవరికీ స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్ శర్మ 48, విరాట్ కోహ్లీకి 72, బుమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100 ర్యాంక్‌లో ఈ జాబితాలో ఆఖరిలో నిలిచారు. వీరితోపాటు 10, 11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ, గౌతం అదానీలు నిలిచారు. చెస్ విశ్వనాథ్, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

**జాబితాలోని 100 మంది వివరాలు**

1. Narendra Modi
2. Amit Shah
3. S Jaishankar
4. Mohan Bhagwat LO
5. Nirmala Sitharaman
6. Yogi Adityanath
7. Rajnath Singh
8. Ashwini Vaishnaw
9. Rahul Gandhi
10. Mukesh అంబానీ

11 Gautam Adani
12 Piyush Goyal
13 Devendra Fadnavis
14 N Chandrababu Naidu
15 Nitin Gadkari
16 Sanjay Malhotra
17 Bhupender Yadav
18 Mamata Banerjee
19 Hardeep Singh Puri
20 సిద్దారమయ్య
21 Nitish Kumar
22 Dharmendra Pradhan
23 MK Stalin
24 Jay Shah
25 N Chandrasekaran
26 Nita Ambani
27 General Upendra Dwivedi
28 Anumula Revanth Reddy
29 Shivraj Singh Chouhan
30 Noel Naval Tata
31 Himanta Biswa Sarma
32 Pushkar Singh Dhami
33 Mallikarjun Kharge
34 Mansukh Mandaviya
35 Ajit Doval
36 Viswanathan Anand
37 Uday Kotak
38 Nayab Singh Saini
39 Manohar Lal Khattar
40 Hemant Soren
41 Pinarayi Vijayan
42 BL Santhosh
43 Shaktikanta Das
44 Bhagwant Mann
45 Sanjiv Khanna
46 Omar Abdullah
47 Deepinder Goyal
48 Rohit Sharma
49 Rajiv Bajaj
50 JP Nadda
51 Eknath Shinde
52 Arvind Kejriwal
53 Tushar Mehta
54 Rajiv Ranjan (Lalan) Singh
55 Sarbananda Sonowal
56 Jyotiraditya Scindia
57 Ajit Pawar
58 Kiren Rijiju
59 Chirag Paswan
60 CR Paatil
61 Pema Khandu
62 Vishnu Deo Sai
63 Pramod Sawant
64 Bhupendra Patel
65 Rekha Gupta
66 Mohan Yadav
67 Bhajan Lal Sharma
68 Sunil Bharti Mittal
69 Dr Prathap C Reddy
70 Aravind Srinivas
71 Ajay Kumar Bhalla
72 Virat Kohli
73 Konidela Pawan Kalyan
74 Vijay
75 TV Somanathan
76 Nikhil Kamath
77 Sharad Pawar
78 PK Mishra
79 Manoj Sinha
80 Kiran Nadar
81 Priyanka Gandhi Vadra
82 Shashi Tharoor
83 Jasprit Bumrah
84 Tuhin Kanta Pandey
85 DK Shivakumar
86 Tejashwi Yadav
87 Akhilesh Yadav
88 Gajendra Singh Shekhawat
89 Asaduddin Owaisi
90 HD Kumaraswamy
91 Kumar Mangalam Birla
92 Allu Arjun
93 Ramdev
94 Sukhvinder Singh Sukhu
95 V Narayanan
96 Karan Johar
97 Shah Rukh Khan
98 Diljit Dosanjh
99 Amitabh Bachchan
100 Alia Bhatt

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శాసనసభ్యులు రేవూరి



పరకాల, మార్చి 28 (తీన్మార్ న్యూస్): మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని హనుమకొండ జిల్లా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని జామా మసీదు నందు మరియు ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ లోని పద్మావతి గార్డెన్స్ నందు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజలు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ




ఆత్మకూరు, మార్చి 28 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కోరే రమేష్ తండ్రి సాంబయ్య ఇటీవలే మృతిచెందడంతో నేడు వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల మాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజన్ పండుగ : నాయిని





హనుమకొండ, మార్చి 28 (తీన్మార్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేటలోని జామా మస్జిద్ మరియు పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కార్పొ రేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనతరం ముస్లిం సోదరులకు అడ్వాన్సు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా, మీర్జా అజీజుల్లా బేగ్, సయ్యద్ రజాలి, సుంచు అశోక్, అబు బాకర్, మొహమ్మద్ యూనస్, తహశీల్దార్ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గోవింద్ నాయక్




వెంకటాపూర్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): వేంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెర్గు సమ్మక్క అనారోగ్యానికి గురై మృతిచెందగా శుక్రవారం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొరిక గోవింద్ నాయక్ వారి కుటుంబాన్ని సందర్శించి ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంటి భద్రయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సోమిడి రవి, సీనియ యాయకులు బోయిని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహా ఏర్పాటుకు సహకరించాలి

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): యూనైటెట్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నాయకులతో కలిసి మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కలిశారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించాలని వినతి పత్రం అందించారు. విగ్రహ ఏర్పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత ఇనుమడింపజేస్తుందని చెప్పారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం బీసీల చిరకాల కోరిక అని వెల్లడించారు. తెలంగాణ జాగృతి పోరాటాలతో గతంలో అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఉదాత్తమైన భావాలు చట్టసభల్లో నిరంతరం ప్రతిఫలించడానికి మహోన్నత వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన అవసనరం ఉంది.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి



**బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు**

**ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు**

**జూన్ నాటికి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి**

**మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం**


**రాష్ట్ర మంత్రుల ఆదేశాలు**

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవి, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, షేక్ రిజ్వాన్ బాషా, దివాకరా టి ఎస్, అద్వైత్ కుమార్, రాహుల్ శర్మ, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తదితరులు పాల్గొన్నారు.

# 13 ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూపులు

**ఏనుకుంట ఆయకట్టు సమస్యలపై రైతులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం అందజేత**

దేవరకద్ర ప్రతినిధి,మార్చి28(తీన్మార్ న్యూస్) : దేశానికి అన్నం పెట్టేది రైతు, జై కిసాన్.. రైతే రాజు.. దేశానికి వెన్నెముక రైతు అంటూ రైతులకు ఎన్నో అంటగడుతున్నారు.కానీ స్థానికంగా జల్లెడ పడితే రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు అన్యాయమే చేస్తున్నాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఏనుకుంటా ఆయకట్టు సమస్యలపై రైతులు వినతిపత్రం అందజేశారు. తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అన్ని తెలిపారు. రైతులు మల్లన్నతో మాట్లాడుతూ ..వనపర్తి జిల్లా మదనాపురం మండలం చుట్టూ ప్రాజెక్టులు రిజర్వాయర్లు ఉన్న పంట పొలాలకు సాగునీళు పారక, బోర్లు ఉన్న భూగర్భ జలాల ఇంకాడంతో పంటలు ఎండిపోతు నష్టపోతున్నామని తెలిపారు.రైతులకు అప్పలపాలతో నష్టమే మిగిలి అన్యాయమే జరుగుతుందని,చిన్న సన్న కారు రైతుల గోస ఎవరికి చెప్పుకోవాలని తెలిపారు.సాగు నీటి కోసం 13 ఏళుగా ఎదురుచూస్తూ బీడు భూములుగా మారుతూనే ఉన్నాయని తిరుమల మల్లన్నతో గోడు వెలివేసుకున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం,కొత్తకోట మండలం పరిధిలో భారీ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్ -2 ఆమదబాకుల ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు పనులు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తేది 22/08/2005 సంవత్సరంలో నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,వనపర్తి ఎమ్మెల్యే డా”జి.చిన్నారెడ్డి భూమి పూజ చేశారు.7 సంవత్సరాలలో ఏనుకుంట రిజర్వాయర్ పనులు పూర్తి కావడంతో ఆనాటి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి సుదర్శన్ రెడ్డి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి రిజర్వాయర్ కు నీళ్లు విడుదల చేసి ప్రారంభోత్సవం చేశారని వారికి తెలియజేశారు.గత 13 సంవత్సరాల నాటినుండి నేటి వరకు ఆయకట్టు సాగునీటి కాలువలను పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో వడ్డెవాట,తాండ,తీర్మాలయాపల్లి,అజ్జకొల్లు ఆయకట్టు పరిధిలోని దాదాపుగా 3 వేల ఎకరాల వరకు సిస్తూ సాగు అవుతుందని తెలిపారు.కాలువల ద్వారా నీళ్లు ముందుకు వెళ్లలేక పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు, జమ్మూ,సిల్టు మరియు చెత్త చెదారం కాలువల విపరీతంగా పెరుకపోవడంతో చివరిదాకా నీళ్ళు పారక


ఇట్లు
తమ విధేయులు
ఏనుకుంట ఆయకట్టు రైతులు
కొత్తకోట, మదనాపురం మండలాలు
వనపర్తి జిల్లా.

రైతులకు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నామని సూచించారు.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే వారు దిక్కులేరని తెలిపారు.ఎనుకుంటా ఆయకట్టు కాలువలో నీళ్లు వస్తే తీర్మాలయాపల్లి అజ్జకొల్లు గ్రామాలకు పుష్కలంగా నీళ్లు పారుతాయని,13 సంవత్సరాలుగా రైతులు ఆందోళన చెందుతూ కన్నీరుమున్నీరవుతున్నారు.దయచేసి ఆయకట్టు పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటూ వినతి అందజేశారు.

## జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్**



ములుగు జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి రవీందర్ లతొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, దంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డి ఎస్ పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

**గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్**

ములుగు జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ అన్నారు. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల అనుసారం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల ప్రకారం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.సంపత్ రావు (టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఇట్టి కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 280 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎంజిఎం వారు 148, రెడ్ క్రాస్ వారు 132 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ములుగు లయన్స్ క్లబ్, ములుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తదాన శిబిరంలో అరటి పండ్లు మినరల్ వాటర్ బ్లడ్ దాతలకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో Sh.PANCHAM LAL (second in command) 39 BN.CRPF. SMT.N.P.RAJITA.DC. SH.SAHEER ALI.AC SMT.Dr.K .THARAKESWA ALL 39 BN CRPF.JAWANS, టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ సంఘాలు, లయన్స్ క్లబ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, సిఆర్పిఎఫ్ ములుగు,



స్టేట్ బెటాలియన్ చల్వాయి, పోలీస్ శాఖ, వివిధ సంఘాల ఫోరమ్స్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెర్గు రమేష్ కార్యదర్శి చుంచు రమేష్ కొండి సాంబశివ, డి. బలరాం రెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కార్యదర్శి కోశాధికారి చుంచు రమేష్ సిరూప సతీష్, వివిధ కార్యాలయాల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ములుగు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కె రామకృష్ణ, సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి టీఎన్జీవోస్ అధ్యక్షులు పూలు రాజు సెక్రెటరీ చైతన్య మరియు సంఘ నాయకులు ఏం డి రఫీక్, జి జవహర్ రెడ్డి, కే శిరీష ఎం రాజు దేవరాజ్ శైలజ దుర్గారావు జవహర్ రెడ్డి బాలయ్య నరసింహ రాజేశ్వరరావు డి రాజు, ప్రదీప్ శ్రీవాణి సరిత పిట్టల రవి దిలీప్ కుమార్ సౌమ్యారెడ్డి పరం సింగ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోయూడీఐడీ కార్డులు అవగాహన సదస్సు



వరంగల్ జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): జిల్లా గ్రామీణాబి వృద్ధి సంస్థ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగులకు యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులు %-% అవగాహన సదస్సు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి టి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి జెడ్పిసిఓ రాంరెడ్డి డిపిఓ కల్పన గార్లు పాల్గొని యు డి ఐ డి మీద పవర్ ప్రెసెంటేషన్ ద్వారా దివ్యాంగులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో దివ్యాంగుల గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులను జారీ చేస్తోందని. ఈ కార్డులు ఉన్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ సదస్సులో డి ఆర్ డి ఓ పి డి కౌశల్య దేవి మాట్లాడుతూ

రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమేటిక్ గా జనరేట్ చేసి వారి ఇంటికి పంపిస్తారని వారు పేర్కొన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ చేసుకోవాల్సిన వారు మాత్రం కార్డు కోసం అప్లై చేసుకోవాలని వారు అన్నారు. ఈ యూడీఐడీ కార్డ్ వల్ల దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలుగుతుందని, ఆన్లైన్లో అప్లికేషన్ యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు www.swavlambancard.gov.in వెబ్సైట్లో నేరుగా గానీ, మీ %-% సేవ ద్వారా గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. గతంలో మాదిరిగానే జిల్లా హాస్పిటల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు నకు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ హాజరు కావాలని, అక్కడ వారికి స్లాట్ కేటాయించి మెడికల్ క్యాంప్ ఎప్పుడు ఉంటుందనేది ఫోన్ ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. వారు చెప్పిన రోజున క్యాంపు నకు హాజరైతే సంబంధిత డాక్టర్లు వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తారన్నారు. క్యాంపు నకు హాజరు అయ్యేవారు వారికి సంబందిచిన మెడికల్ రిపోర్ట్ లు తీసుకొని రావలెనని సూచించారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని, దాని ప్రకారం యూడీఐడీ కార్డును పోస్టులో ఇంటికే పంపుతారన్నారు. ఈ విధానం వల్ల సదరం సర్టిఫికెట్ల మాదిరిగా రోజుల తరబడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని , వెబ్సైట్లో వివరాలు నమోదు చేయగానే ఒక ఎన్రోల్మెంట్ నంబర్ కేటాయిస్తారని అప్లికేషన్ స్టేటస్ ను ఈ ఎన్ రోల్ మెంట్ నంబర్ మరియు పుట్టిన తేదీ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ఇంకా కార్డు రాని వారు తమ కార్డు జనరేట్ అయ్యిందా ? లేదా అనేది యూడీఐడీ పోర్టల్లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ఒకవేళ కార్డు పోయినట్టయితే యూడీఐడీ పోర్టల్లో పీడబ్ల్యూడీ లాగిన్లోకి వెళ్లి 'కార్డ్ లాస్ట్' ఆప్షన్ ఎంచుకోవాలని, తర్వాత అందులో వివరాలు నమోదు చేస్తే కొత్త కార్డు ఇంటికి వస్తుందని గతంలో సదరంలో తిరస్కరించిన వారు కూడా యూడీఐడీలో కొత్తగా అప్లై చేసుకోవచ్చన్నారు. 21 రకాల వైకల్యాలకు వికలాంగుల హక్కుల చట్టం (ది రైట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీ యాక్ట్) 2016 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 21 రకాల వైక్యాలను గుర్తించిందని అన్నారు. ఇప్పటివరకు సదరంలో బ్లైండ్నెస్లో విజన్,లెప్రసీ క్యూర్డ్, హియరింగ్ ఇంపేయిర్మెంట్, లోకోమోటర్ డిజేబిలిటీ, మెంటల్ రిటార్డేషన్, మెంటల్ ఇల్ నెస్కు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యూడీఐడీలో ఈ ఏడింటితో పాటు మరో 14 రకాలను సైతం చేర్చారు. ఆటిజమ్ స్పెక్ట్రమ్, సెరబ్రల్ పాల్సీ, క్రానిక్ న్యూరోలాజికల్ కండీషన్స్, డ్వార్ఫిజమ్ (మరుగుజ్జు), హీమోఫీలియా, మల్టిపుల్ స్కెరోసిస్, మస్క్యులర్ డిస్ట్రోఫీ, పార్కిన్సన్, సికిల్సెల్, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటీ, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిజేబిలిటీ, థలసేమియా, ఆసిడ్ అటాక్ విక్టిమ్స్, మల్టీపుల్ డిజేబిలిటీస్ను సైతం యూడీఐడీలో చేర్చారు

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యూడీఐడీ కార్డుల కోసం దివ్యాంగులు మీ%-%సేవలో అప్లై చేసుకోవాలి లేదా తమ దగ్గర ఉన్న ఫోన్ లేదా కంప్యూటర్ లలో నైన www.swavlambancard.gov.in లాగిన్ లో కెళ్ళి తమ పేర్పు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి యూడీఐడీ కార్డు డైరెక్ట్ గా వారు నమోదు చేసుకున్న ఇంటి అడ్రస్ కు పోస్ట్ ద్వారా వస్తుందన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, గతంలో సదరంలో రిజెక్ట్ అయిన వారితో పాటు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ కోసం ఎదురుచూస్తున్న వారు మాత్రమే యూడీఐడీ కోసం అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి డి. ఎం. హెచ్.వో సాంబశివరావు, ప్రిన్సిపాల్ నర్సంపేట మెడికల్ కాలేజ్ ,, మరియు సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్ జిల్లా వికలాంగుల కమిటి సభ్యులు తదితరులు హాజరు కావడం జరిగింది.

## జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, గూడూరు మండలంలోని దామరవంచ గ్రామంలోని తెలంగాణ గిరిజన ట్రైబల్ వెల్ఫ ర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రాత్రి సమయాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఎండాకాలం దృశ్య కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వసతి గృహంలో ఏమైనా మైనర్ రిపేర్ ఉంటే వెంటనే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ విస్తరణ అధికారి సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ఏప్రిల్ 27న వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ




హన్మకొండ, మార్చి 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఈసారి హన్మకొండ జిల్లాలో నిర్వహించాలని ఆ పార్టీ అధిష్టానం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్నారు. శుక్రవారం సభ మైదానాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. సభ నిర్వహణకు అనుమతినివ్వాలని కాజీపేట ఏసీపీకి దరఖాస్తు చేశారు. సభ నిర్వాహణకు సంబంధించి భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ ఇతర అనుమతులు మంజూరులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏసీపీని కలిసిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, సతీష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు. వరుస ఓటముల నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లోని నైరాశ్యాన్ని తొలగించేందుకు భారీ స్థాయిలో రజోత్సవ వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 25, 26 తేదీల్లో హైదరాబాద్లో ప్లీనరీ నిర్వహించాలని, 27న వరంగల్లో సుమారు ఐదు లక్షల మందితో భారీ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు అనుసంధానంగా, అనువుగా ఉండే ఎల్కతుర్తి ని ఎంపిక చేశారు. 1500 ఎకరాల్లో సభ నిర్వహించబోతున్నట్లు సమాచారం.

## రామప్ప దేవస్థానం హుండీల ఆదాయ ద్వారా రూ. 4,47,784 ఆదాయం




వెంకటాపూర్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం (రామప్ప) పాలంపేట గ్రామము నందు శుక్రవారం ఉదయం.11-00 గంటలకు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీలను విప్పి లెక్కించగా నోట్స్ రూ 4,07,670-00 నాణెములు రూ 40,114-00 మొత్తం రూ 4,47,784-00 ఆదాయం వచ్చినది. ఇట్టి కార్యక్రమములో ఎన్. కవిత పరిశీలకులు, బి శ్రీనివాస్ ఇ ఓ, అర్చకులు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సేవాసమితి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత సూర్య



ములుగు, మార్చి 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రంలో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు కుంజా సూర్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ పిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు, అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సన్మానించిన పిఆర్టియు నాయకులు



### ముస్లిం ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు

నల్లగొండ, మార్చి 28 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని పిఆర్టియు నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది మహిళా ఉపాధ్యాయుల ను ఎమ్మెల్సీ సన్మానం చేసినారు. అనంతరం ముస్లిం ఉపాధ్యాయ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయులకు తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తామని ప్రభుత్వంపై వచ్చేటి చర్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారుఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెరి వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్, ఫణికుమార్, మేకల జానా రెడ్డి,కిరణ్ కుమార్, నారాయణ రెడ్డి, అద్దంకి సునీల్, తీగల శంకరయ్య, వీరమళ్ళ శ్రీనివాస్ గౌడ్, కదారి కృష్ణ, బత్తుల భాస్కర్, బొడ్డు నాగయ్య,రవి శంకర్, లక్ష్మి నరసయ్య, అబ్బగోని నాగయ్య,శ్రీవిద్య, సువర్ణ, పద్మ, విమల, లక్ష్మి ప్రభ, మునుగోడు మండల అధ్యక్షులు ఎండీ యూసుఫ్, ఎండి ముస్తఫా, వివిధ మండలముల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా భాద్యులు పాల్గొన్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా ముగిసినభౌతిక శాస్త్రం పరీక్ష

### జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో భౌతిక శాస్త్రం పరీక్ష ఈరోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ శ్రీ మాన్ సింగ్ మహదేవ్పూర్ బాలురు బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్లపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల చిట్యాలను సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి ఆశ్రమ పాఠశాల భూపాలపల్లి ల ను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

### ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు






జనగామ జిల్లా, మార్చి 28 (తీన్మార్ న్యూస్): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జనగామ నియోజక వర్గ స్థాయిలో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి, ఆర్డీఓ గోపీరామ్ తో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, వారి ప్రార్థనలు ఫలించి జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్డీఓ గోపిరామ్ మాట్లాడుతూ అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యతను ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం రంజాన్ మాసం పవిత్రత' ప్రాశస్త్యం గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు. ఇఫ్తార్ విందులో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.3.30 కోట్ల ఎక్స్ గ్రేషియా

### ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకటన




హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం శుక్రవారం రూ.3 కోట్ల 30 లక్షల ఎక్స్ గ్రేషియా ను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక) కే.రామక్రిష్ణా రావుతో సమన్వయము చేసి నిధులు విడుదల చేయించానని అనిల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 28 మంది, జగిత్యాల 19, కామారెడ్డి 9, నిర్మల్ 7, మెదక్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ఒక్కొక్కరి చొప్పున 66 మంది ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని వివరించారు. గతంలో 103 మందికి రూ.5 కోట్ల 15 లక్షలు విడుదల చేశారని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 169 మందికి రూ.8 కోట్ల 45 లక్షలు చెల్లింపు జరిగిందని అనిల్ వివరించారు.



# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు!

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం.. ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా.. ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచా రాస్త్రాలను సంధించాల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయా ల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడు తుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్షణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్ధిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷-ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

# మయన్మార్, థాయిలాండ్‌లోభారీ భూకంపం





**న్యూఢిల్లీ, మార్చి 28:** మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కు మంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపనల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు- యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ముధూళి వ్యాపించగా, జనం కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు.బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు

## బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్

### భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం



**హైదరాబాద్, మార్చి 28:** మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ భూకంపాల ప్రభావం కారణంగా బ్యాంకాక్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. ఛాతుచక్ జిల్లాలోని ఓ ఎత్తైన భవనం కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలోనే బ్యాంకాక్ టూరులో ఉన్న రామగుండం ఎమ్మెల్యే కుటుంబం తృటిలో తప్పించుకుంది. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తన కుటుం బంతో కలిసి ప్రస్తుతం బ్యాంకాక్ టూరులో ఉన్నారు. మక్కన్ సింగ్ ఫ్యామిలీ తిరుగుతున్న ప్రదేశంలోనూ భూప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాదు.. భూప్రకంపలు వచ్చిన ప్రదేశాల్లో ఇండియాకు చెందిన వాళ్లు పెద్ద మొత్తంలో ఉన్నట్లు సమాచారం.

## ప్రధాని మోడీ ఆరా

### మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

**న్యూఢిల్లీ,మార్చి28 :** భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లుగా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతలం

### భూకంప తీవ్రతకు పలుభవనాలు నేలమట్టం

### శిథిలాలను పరిశీలించిన సైనిక ప్రతినిధి



**న్యూఢిల్లీ, మార్చి 28:** తాజా భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతల మయ్యింది. అనేక భవనాలు కుప్పకూలాయి. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలా చోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఓ వేయి పడకల ఆస్పత్రి కూడా ఉందన్న వార్త ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలో ఎవరైనా మరణించిందీ, ఎంతమంది గాయపడ్డదీ తెలియాల్సి ఉంది. శిథిలాల కింద ఎందరున్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు. సహాయక చర్యలు సాగుతున్నాయి. క్షతగాత్రుల సంఖ్య అధికంగానే ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు. శుక్రవారం ఉదయం మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం సంభవించిది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండలే అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ దేశ స్టాక్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇక తొలిసారి ప్రకంపనలు రాగానే బ్యాంకాక్‌లో మెట్రో సేవలను నిలిపివేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. రెండోసారి ప్రకంపనలకు ఏకాంగా మెట్రో రైళ్లు కూడా ఊగిపోయాయి. చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో కూడా తీవ్ర స్థాయిలోనే భూకంపం వచ్చింది. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ సమాజం సాయం అందించాలని మయన్మార్‌లోని సైనిక పాలకులు కోరారు. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. భూకంపం కారణంగా బ్యాంకాక్‌లో ఇద్దరు చనిపోయారు. నగరంలో కుప్పకూలిన 30 అంతస్తుల భారీ భవనం కింద 43 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల కోసం దీనిని నిర్మిస్తున్నారు.

## భద్రాచలం ప్రభుత్వా దవాఖాన వద్ద ఉద్రిక్తత

### భవనం కూలిన ఘటనలో న్యాయం చేయాలని ఆందోళన



**భద్రాచలం, మార్చి 28:**భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్‌రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్‌రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్‌రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శుక్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది. పోస్టుమార్టం అనంతరం ఉపేందర్ డెడ్‌బాడీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

## కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు



**హైదరాబాద్, మార్చి 28 :** మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్అండ్టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్అండ్టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూ డు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్డౌన్తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటు న్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగున పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్ఎంఆర్, ఎల్అండ్టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్అండ్టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

## వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు



**న్యూఢిల్లీ, మార్చి 28 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

## వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



న్యూఢిల్లీ, మార్చి 28: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్లాండ్లో పర్యటించనున్నారు. థాయ్లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

# శనగరైతులకు కేంద్రం ఊరట

## దిగుమతులపై 10శాతం సుంకం విధింపు



**న్యూఢిల్లీ,మార్చి28 :** దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# రైతులపై దమనకాండ దారుణం

## ఆందోళనలో నష్టోయిన రైతులను ఆదుకోవాలి

### కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత సర్వన్ సింగ్ పాంధర్

పటియాలా, మార్చి 28: రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మ-జ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్తసర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటు-ంది? ప్రభుత్వ చర్యల వల్ల మా -టె-ంట్లు-, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యయమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

# బివైడీ కార్ల సంస్థ రావడం ఆనందదాయకం

## బిఆర్ఎస్ కృషి వల్లనే సాధ్యమయ్యిందన్న కెటిఆర్



**హైదరాబాద్, మార్చి 28:** రాష్ట్రాని బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టు-బడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టు-బడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీచమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ- వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ- వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టు-బడి వచ్చింది. ఈ పెట్టు-బడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీఆర్ టీవట్ చేశారు.

# చరిత్రలో నిలిచిపోయేలి బిఆర్ఎస్ రజతోత్సవ సభ

## బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి



**హన్మకొండ, మార్చి 28 :** హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు-చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# ఏసిబికి చిక్కిన ఆదిలాబాద్ మెడికల్ ఆఫీసర్

**ఆదిలాబాద్,మార్చి 28 :** ఓ మెడికల్ షాపు నిర్వాహకుడి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా ఎక్స్టె-న్షన్ మెడికల్ అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టుబడ్డారు. మాస్ మీడియా అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఆయన గుడిహత్నూరు మండలం మన్నూరు గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ షాపు నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును తనిఖీ చేశారు. ఈ కేసులో తన పేరు లేకుండా ఉండాలంటే రూ. 30 వేలు ఇవ్వాలని షాపు నిర్వాహకుడిని డిమాండ్ చేశాడు. అధికారి అడిగిన ప్రకారం లంచం ఇచ్చేందుకు ఒప్పుకున్న షాపు నిర్వాహకుడు శుక్రవారం డీఎంహెచ్ కార్యాలయంలో ఆ మొత్తం ఇచ్చేందుకు వెళ్లాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రవిశంకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని మాస్ మీడియా అధికారి చాంబర్లో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

# సిసిఐని ఆదానీకి కట్టబెట్టే కుట్ర: జాన్ వెస్లీ



**ఆదిలాబాద్, మార్చి 28:** జిల్లా కేంద్రంలోని సీసీఐ సిమెంట్ పరిశ్రమను అదానీకి అమ్మేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. పరిశ్రమను అమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో మూతపడ్డ సీసీఐ సిమెంట్ పరిశ్రమను ఆయన ఇవాళ (మార్చి 28) సందర్శించారు. వెంటనే పరిశ్రమను పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ కోసం మాటిచ్చి తప్పిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ రాజీనామా చేయాలన్నారు. సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం పార్లమెంట్ వేదికగా ఉద్యమిస్తామన్న జాన్ వెస్లీ... అన్ని పార్టీలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# 2 మ్యాచ్‌ల్లోనే 6 వికెట్లతో పర్పుల్ క్యాప్

## సత్తా చాటుతున్న శార్దూల్ ఠాకూర్




శార్దూల్ ఠాకూర్.. ఈ సీజన్ లో ఈ పేరు టాక్ ఆఫ్ ద టౌన్ మాదిరిగా అయిపోయింది. నిజానికి గత ఐదు నెలలుగా తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు అనుభవించాడు. గోడకు కొట్టిన బంతిలా ఎగిసి, రివ్వున దూసుకొచ్చాడు. అభిమానులు ముద్దుగా లార్డ్ అని, మ్యాన్ ఆఫ్ గోల్డెన్ ఆర్మ్ అని శార్దూల్ ను పిలుచుకుంటారు. గతంలో కీలకదశలోతన వికెట్లు తీయడం, పరుగులు చేయడంతో ఆపేరు వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన బౌలర్ గా నిలిచి, పర్పుల్ క్యాప్ హోల్డ్ చేస్తున్నాడు. అలాంటి ఆటగాడిని గత ఏడాది జరిగిన వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయలేదంటే ఆశ్చర్యమే. ఆ తర్వాత రీప్లేస్ మెంట్ గా లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చి, ఏకంగా కెరీర్ బెస్ట్ ను కూడా నమోదు చేశాడు. తన జర్నీ వింటుంటునే స్ఫూర్తి దాయంకం. 33 ఏళ్ల శార్దూల్.. ఏడాదిన్నర కిందటి వరకు టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగానే ఉండేవాడు. అయితే ఆ తర్వాత గాయాలు, ఫామ్ కోల్పోవడంతో జట్టులో నుంచి చోటు కోల్పోయాడు. డిసెంబర్ 2023 తర్వాత తను జాతీయ జట్టు తరపున ఆడలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం క్రమం తప్పకుండా పాల్గొంటూ తన స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకున్నాడు. కీలకదశలో వికెట్లు తీయడంతోపాటు బ్యాటర్ గా కూడా ధాటిగా ఆడగల సిసలైన ఆల్ రౌండర్ గా తన పట్టును మరింత పెంచుకున్నాడు.ఇక గతేడాది కచ్చితంగా శార్దూల్ ను ఐపీఎల్ జట్లు కొనుగోలు చేస్తాయని భావించినా, ఆఖరిని అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే దేశవాళీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, రంజీట్రోఫీలో సత్తా చాటి అందరి ఫోకస్ లో పడ్డాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ చేయనుండటంతో అతని గురించి కొన్ని ఫ్రాంచైజీలు ఆలోచించాయి. ఇక, ఈ దశలో కౌంటీలో ఆడటం కోసం ఎస్సెక్స్ తో ఆల్మోస్ట్ ఒప్పందం కుదుర్చుకునే దశలో శార్దూల్ కు అనుకోని ఆఫర్ వచ్చింది. లక్నో మెంటార్, దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్.. ఫోన్ చేసి, లక్నో తరపున ఆడేందుకు సిద్ధంగా ఉండాలని, రీప్లేస్ మెంట్ గా తనను తీసుకుంటామని చెప్పాడు. ఇక ఐపీఎల్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ట్రైనింగ్ సెషన్లకు శార్దూల్ హాజరయ్యి, జట్టులో భాగమయ్యాడు. రూ.2 కోట్ల బేస్ ధరకు తనను లక్నో కొనుగోలు చేసింది. ఇక తొలి మ్యాచ్ లో ఢిల్లీపై రెండు వికెట్లు తీసిన శార్దూల్, పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సన్ రైజర్స్ పై విశ్వరూపం ప్రదర్శించాడు. కెరీర్ బెస్ట్ (4-34)తో సత్తా చాటి, ఓవరాల గా ఆరు వికెట్లతో పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా తను హాట్ టాపిక్ అయ్యాడు. నిజానికి లక్నో బౌలింగ్ లైనప్ గాయాల కారణంగా బలహీన పడింది. తొలి మ్యాచ్ లో అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్, మయాంక్ యాదవ్, ఆకాశ్ దీప్ సింగ్ లాంటి ప్లేయర్లు పాల్గొనలేదు. ఇందులో మోసిన్ ఖాన్ గాయంతో టోర్నీకి దూరం కాగా, అతని ప్లేస్ లో శార్దూల్ వచ్చాడు. ఇక రెండో మ్యాచ్ లో అవేశ్ కూడా రావడంతో లక్నో బౌలింగ్ బలపడింది. మొత్తానికి ఒకదశలో అన్ సోల్డ్ గా మిగిలి, పట్టుదలతో తిరిగి ఐపీఎల్ ఆడుతున్న శార్దూల్.. లక్నోకు పెద్ద దిక్కుగా మారడంపై పలువురు ప్రశంసిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్‌కు శ్రేయస్ ను ఎంపిక చేయండి

## ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



ఈ ఏడాది నుంచి శ్రేయస్ ఎంత ఫామ్ లో ఉన్నడానేది అందరికీ తెలిసిందే. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో అనుకోకుండా తుదిజట్టులో దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న శ్రేయస్ ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆ సిరీస్ తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ నెగ్గడంలో తను కీలకపాత్ర పోషించాడు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రికెటర్ గా నిలిచాడు. అయితే అలాంటి ఆటగాడిని భారత టీ20 జట్టులో ఎందుకు ఆడించడం లేదని ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ప్రశ్నించాడు. తను సూపర్ ఫామ్ లో ఉన్నాడని, తన ఆటతీరు టీ20లకు అతికినట్లుగా సరిపోతుందని తాజా ఐపీఎల్ ఇన్నింగ్స్ చూస్తే తెలుస్తోందని వ్యాఖ్యానించాడు. అయితే ఇండియా సెలెక్టర్లు తనని ఎందుకని పొట్టి ఫార్మాట్లో ఆడించడం లేదో తెలియడం లేదని వ్యాఖ్యానించాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 97 పరుగుల అజేయ ఇన్నింగ్స్ తో శ్రేయస్ దుమ్ము రేపాడు. తన సెంచరీ కోసం చూసుకోకుండా, చివర్లో బ్యాటింగ్ శశాంక్ సింగ్ కు ఇవ్వడం అందరి మనసులను దోచింది. ఈ ఇన్నింగ్స్ గరించి వాన్ మాట్లాడాడు. మెగాటోర్నీలోని ఫామ్ నే ఐపీఎల్లోనూ కొనసాగించాడని కితాబిచ్చాడు. ముఖ్యంగా స్పిన్నర్లను అలవోకగా ఎదుర్కొంటూ భారీ సిక్సర్లను బాదాడని, మైదానం నలువైపులా తను షాట్లు ఆడాడని పేర్కొన్నాడు. ఇక 2023లో జరిగిన వన్డే ప్రపంచప్ లో సత్తా చాటిన శ్రేయస్.. ఒక్క ఫైనల్లో మాత్రమే విఫలమయ్యాడని గుర్తు చేశాడు. మరోవైపు 2023లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టును కోల్పోయాక దేశవాళీల్లో తన సత్తా చాటాడు. పరుగుల వరద పారించడంతో తిరిగి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. నిజానికి గత నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో అతనికి తుది జట్టులో చోటు లేదు. అయితే గాయం కారణంగా చివరి నిమిషంలో మ్యాచ్ నుంచి కోహ్లీ తప్పుకోవడంతో శ్రేయస్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అప్పటి నుంచి తను జట్టులో రెగ్యులర్ సభ్యునిగా మారిపోయాడు. వచ్చే టీ20 ప్రపంచకప్ భారత్, శ్రీలంకలో జరుగుతుందని, అలాగే వన్డే ప్రపంచకప్ కూడా సౌతాఫ్రికాలో నిర్వహిస్తారని వాన్ తెలిపాడు. అక్కడ పిచ్ లు ఇప్పుడు నెమ్మదిగా మారాయని, ఈ పిచ్ లలో శ్రేయస్ అద్భుతంగా ఆడగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇప్పటికైన టీ20 ప్రపంచకప్ ప్రణాళికల్లో శ్రేయస్ లాంటి అనుభవం గల ప్లేయర్ ని చేరిస్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. మూడు ఫార్మాట్లలో కేవలం వన్డేల్లో మాత్రమే శ్రేయస్ రెగ్యులర్ గా ఆడుతున్నాడు.

# దెబ్బకొట్టిన దూకుడు మంత్రం

## కొంపముంచిన తప్పిదాలు




ఐపీఎల్ 2025 సీజన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాన్ని అందుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఊహించని పరాజయం ఎదురైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో గురువారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అసాధారణ బౌలింగ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. ఆ తర్వాత విధ్వంసకర బ్యాటింగ్‌తో అలవోక విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాబ్ బలమే.. బలహీనమైంది. దూకుడు మంత్రం దెబ్బకొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలమైన ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. లీగ్ ఆరంభంలోనే ఎదురైన ఈ పరాజయం సన్‌రైజర్స్ హైదరాబాద్ లుకలకలను భయటపెట్టింది. నికోలస్ పూరన్ విధ్వంసంతో పాటు లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత బౌలింగ్.. పతనాన్ని శాసించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కాస్త అదృష్టం కూడా కలిసి రాలేదు. బౌలింగ్ విభాగం వైఫల్యంతో పాటు ప్రత్యర్థి బ్యాటర్లకు తగిన ప్రణాళికలు రచించకపోవడం సన్‌రైజర్స్ ఓటమికి కారణవ-ుయ్యాయి.ఇన్నింగ్స్ ఆరంభంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను శార్దూల్ ఠాకూర్ దెబ్బతీసాడు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ అభిషేక్ శర్మ(6), గత మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్ కిషన్(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేర్చాడు. దాంతో సన్‌రైజర్స్ పరుగుల విధ్వంసానికి గండి పడింది. ప్రణాళిక బద్ధంగా ఫుల్లర్ లెంగ్త్ డెలివరీలతో ఈ ఇద్దరి బ్యాటర్లను శార్దూల్ ఠాకూర్ ఔట్ చేశాడు. ఈ ఇద్దరిలో ఒకరు పవర్ ప్లే పూ-ర్తయ్యేవరకు ఆడినా ఫలితం మరోలా ఉండేది. ఆరంభంలో రెండు వికెట్లు కోల్పోయినా... నితీష్ కుమార్ రెడ్డి సాయంతో ట్రావిస్ హెడ్ తనదైన శైలిలో చెలరేగి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. కానీ ట్రావిస్ హెడ్‌కు నితీష్ కుమార్ రెడ్డి నుంచి సరైన సహకారం లభించలేదు. బౌండరీలు బాదడంలో నితీష్ కుమార్ రెడ్డి తడబడ్డాడు. మరోవైపు దూకుడుగా ఆడిన ట్రావిస్ హెడ్‌ను ప్రిన్స్ యాదవ్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం హెన్రిచ్ క్లాసెన్‌ను రనౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిటర్న్ క్యాచ్ అందుకునే క్రమంలో ప్రిన్స్ యాదవ్ చేతుల నుంచి జారిన బంతి నాన్‌స్ట్రైకర్ వికెట్లను తాకింది. దాంతో హెన్రిచ్ క్లాసెన్ దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. క్లాసెన్ కాసేపు ఉన్నా.. ట్రావిస్ ఔటవ్వకపోయినా.. సన్‌రైజర్స్ అదనంగా మరో 30 పరుగులు చేసేది. అప్పుడు ఫలితం మరోలా ఉండేది. నికోలస్ పూరన్ విధ్వంసకర బ్యాటింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. మార్క్‌రమ్ త్వరగానే ఔటైనా.. మిచెల్ మార్ష్‌తో కలిసి పూరన్ ఆకాశమే హద్దుగా చెలరగాడు. సిమర్జిత్ సింగ్ వేసిన తొలి ఓవర్‌లో 17 పరుగులు పిండుకున్న పూరన్.. 7-10 ఓవర్ల మధ్య ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఆడమ్ జంపా ఓవర్‌లో 19, హర్షల్ పటేల్ బౌలింగ్‌లో 15 పరుగులు బాది 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. మిచెల్ మార్ష్‌తో కలిసి అతను 43 బంతుల్లోనే 116 పరుగుల భాగస్వామ్యం జోడించి లక్నో విజయానికి బాటలు వేసాడు.లక్నో బ్యాటర్లను కట్టడి చేయడంలో సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. దాంతో లక్నో పవర్ ప్లేలోనే 77 పరుగులు చేసింది. ముఖ్యంగా పూరన్‌ను కట్టడి చేయలేకపోయాడు. మిడ్ వికెట్, డీప్ మిడ్ వికెట్ దిశగా ఎక్కువగా షాట్స్ ఆడిన అతన్ని అడ్డుకోలేకపోయారు. లక్నో బ్యాటర్లకు తగ్గట్లు బౌలింగ్ వేయడంలో సన్‌రైజర్స్ బౌలర్లు తడబడ్డారు. చివరకు పూరన్, మార్ష్‌ను కమిన్స్ ఔట్ చేసినా.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆరంభంలోనే పూరన్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది.

# అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అనికేత్

క్రికెట్‌లో ఏ బ్యాటరైనా పరుగుల వరద పారించాలనే క్రీజులోకి దిగుతాడు. ఒక్కో బౌలర్?ను లక్ష్యంగా చేసుకొని ఎడాపెడా బాదేయాలని చూస్తాడు. ఈ క్రమంలో ఫలానా బంతిని బౌండరీనే బాదాలి లేదా స్టాండ్స్?లోకి పంపాలి అని ఏ ప్లేయర్ కూడా ఆలోచించడు. అతడి దృష్టంతా కేవలం బంతిని కచ్చితంగా, బలంగా బాదడంపైనే ఉంటుంది. అయితే ఐపీఎల్‌లో మాత్రం సన్‌రైజర్స్ బ్యాటర్ ఇప్పటివరకు ఓన్లీ సిక్స్?లే బాదాడు. 23ఏళ్ల అనికేత్ వర్మ ఈ సీజన్‌లోనే రాజస్థాన్‌తో మ్యాచ్?లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఒక సిక్స్?తో 7 పరుగులు చేశాడు. ఇక తాజాగా శుక్రవారం లఖ్‌నవూతో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ యంగ్ బ్యాటర్ అనికేత్ అందరి దృష్టి ఆకర్షించాడు. హెన్రిచ్ క్లాసెన్ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన అనికేత్, వచ్చి రాగానే సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. 276.92 స్ట్రైక్‌రేట్‌తో 13 బంతుల్లోనే 36 పరుగులతో చిన్నపాటి విధ్వంసం సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 5 సిక్స్‌లు ఉన్నాయి. అలా ఇప్పటివరకు ఐపీఎల్?లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 6 సిక్స్‌లు బాదాడు. ఇందులో ఒక్క ఫోర్ కూడా లేకపోవడం విశేషం. ఉత్తర్‌ప్రదేశ్ ఝాన్సీకి చెందిన అనికేత్(22) మధ్యప్రదేశ్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడాడు. గురువారం విధ్వంసం సృష్టించిన ఈ క్రికెటర్ ఐపీఎల్‌లోకి రాకముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాడు. అండర్ 23ల్లో కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో అనికేత్ ప్రతిభ బయటపడింది. చెన్నైలో జరిగిన బుచ్చిబాబు టోర్నమెంట్ సహా ఇతర ఫార్మట్లలోనూ అనికేత్ సెంచరీలు బాదాడు. మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్- 200పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి అనికేత్ ఔరా అనిపించాడు. భోపాల్ లెపార్డ్స్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఈ కుర్రాడు 32 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఇలా వెలుగులోకి వచ్చిన అనికేత్?ను సన్?రైజర్స్ గతేడాది జరిగిన మెగా వేలంలో రూ.30లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది.



# స్పిన్ ను అవలీలగా ఎదుర్కొంటున్న కోహ్లీ




ప్రత్యర్థులు ఎవరైనా వారి ఆలోచన విరాట్ కోహ్లీ గురించే!. అతడిని ఎలా కట్టిడి చేయాలి ఎలా ఒత్తిడికి గురిచేయాలనే చూస్తారు ప్రత్యర్థి బౌలర్లు. కొన్నేళ్లుగా స్పిన్ బౌలింగ్‌తో కోహ్లీని కట్టిడి చేయడంలో విజయం సాధించారు. పేస్ బౌలింగ్‌లో కోహ్లీ గ్యాప్ చూసుకుని పరుగులు రాబట్టగలడు. కానీ స్పిన్ ఎదుర్కొవడంలో కొంత ఇబ్బందికి గురవుతాడు. ఇదే ప్రత్యర్థి జట్లకు ఇన్నాళ్లు అవకాశంగా మారింది. అయితే గతేడాది నుంచి ఆ పరిస్థితి మారింది. కింగ్ కోహ్లీ స్లో బౌలర్లను ఎదుర్కనేందుకు గేమ్ ప్లాన్ మార్చాడు. స్పిన్‌ను ఎదుర్కొని నిలబడేందుకు ప్రణాళికలు రచించాడు. శుక్రవారం చెపాక్ వేదిగా చెన్నైతో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇక్కడ స్పిన్ బౌలర్లదే ఆదిపత్యం. అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్ వంటి ప్రమాదకర స్పిన్నర్లను కోహ్లీ ఎదుర్కొనున్నాడు. దీంతో గేమ్ ప్లాన్ మార్చిన విరాట్- వీరిని ఎలా తట్టుకోగలడు అనేది ఆసక్తిగా మారింది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఉద్దేశం స్పష్టంగా కనిపించింది. అతడు కేవలం 36 బంతుల్లో 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది స్పిన్‌కు వ్యతిరేకంగా అతని విధానంలో స్పష్టమైన మార్పును ప్రతిబింబిస్తుంది. విరాట్ ఎప్పటిలాగే ఫ్లూయెంట్‌గా బ్యాటింగ్ చేస్తున్నాడని- స్పిన్‌పై కోహ్లీ అప్రోచ్‌ను చూసిన ఆర్‌సీబీ మెంటర్, బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్ అన్నాడు."అతడు(కోహ్లీ) ఇటీవల స్పిన్ బౌలింగ్‌లోఅద్భుత ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా వైట్ బాల్ క్రికెట్‌లో. అయితే నేను గణాంకాల గురించి లోతుగా వెళ్లదలచుకోలేదు. కానీ టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ వంటి పెద్ద మ్యాచ్‌లను చూస్తే- అలాంటి సమయాల్లో కోహ్లీ జట్టులో కీలకంగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ చూసుకున్నా- ఆ మెగా టోర్నీలో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ కోహ్లీనే. అయితే అది స్పిన్ బౌలింగ్ ఎదుర్కొకుండా సాధ్యం కాదు." అని దినేశ్ అన్నాడు. గణాంకాలకు అతీతంగా కోహ్లీలో ఉన్న ఇంకా మెరుగుపడాలనే తపన ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పాడు దినేశ్ కార్తిక్.

# ధోని వల్ల సీఎస్‌కే ఆటగాళ్లు ఇలా ఇబ్బంది పడుతున్నారు!

## అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు






ఎంఎస్ ధోనికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతని ఆట చూసేందుకు కొన్ని లక్షల మంది స్టేడియానికి వస్తుంటారు. తాజాగా ఐపీఎల్ 2025లో కూడా ధోని కోసమే స్టేడియానికి వస్తున్న వాళ్లు, టీవీల ముందు కూర్చుంటున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. శుక్రవారం ఆర్సీబీతో సీఎస్‌కే చెపాక్ వేదికగా మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు సీఎస్‌కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ధోని కారణంగా సీఎస్‌కే ఆటగాళ్లు చాలా ఇబ్బందికి గురి అవుతూ ఉంటారని, ఇది చాలా కాలంగా జరుగుతుందని, ఎవరూ దీని గురించి బహిరంగంగా చెప్పరని, కానీ, లోపల మాత్రం కుమిలిపోతుంటారంటూ రాయుడు పేర్కొన్నాడు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వైరల్‌గా మారాయి. ధోని అంటే సీఎస్‌కే, సీఎస్‌కే అంటే ధోని అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ధోనిని చూసే 90 శాతం మంది సీఎస్‌కే టీమ్‌కు సపోర్ట్ చేస్తారు. అతి ఆ ప్రేమ కొన్ని సందర్భాల్లో లైన్ దాటుతుందనే ఉద్దేశంతో రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలె ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోని బ్యాటింగ్‌కు వచ్చాడు ఓ రెండు బంతులు ఎదుర్కొని, రన్స్ ఏమీ చేయకుండా నాటౌట్‌గా నిలిచాడు. మరో ఎండ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని, చివర్లో ఒక సిక్స్‌తో రచిన్ రవీంద్రా మ్యాచ్‌ను ముగించాడు. ఇది ధోని అభిమానులకు కోసం తెప్పించింది. చివర్లో ధోనికి స్ట్రైక్ ఇవ్వకుండా మ్యాచ్ ఎందుకు ముగించావ్ అంటూ రచిన్ రవీంద్రాను సీఎస్‌కే అభిమానులు తిట్టడం స్టార్ట్ చేశారు. ఇలాంటి వింత అనుభవాలు గతంలో చాలా మంది సీఎస్‌కే ఆటగాళ్లకు ఎదురైనట్లు రాయుడు పేర్కొన్నాడు. ధోని బ్యాటింగ్ చూసేందుకు అప్పటి వరకు ఆడుతున్న ఆటగాళ్లు అవుట్ అవ్వాలని కూడా సీఎస్‌కే అభిమానులు కోరుకుంటారు, అందుకోసం స్టేడియంలో గట్టిగా అరుస్తారు కూడా అంటే వెల్లడించాడు. ఇది చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నాడు. అయి-ంతే.. ధోనిని వాళ్లు ఇంతలా ప్రేమించడంలో తప్పేమి లేదని, సీఎస్‌కే టీమ్‌ను నిర్మించడంలో ధోని ఎంతో కష్టపడ్డాడని, ఇన్నేళ్ల నుంచి సీఎస్‌కేను ఒక సక్సెస్‌ఫుల్ టీమ్‌గా తీర్చిదిద్దాడంటూ రాయుడు వెల్లడించాడు.



## పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

### ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.



## క్రేజీ కాంబో విజయదేరవకొండతో కీర్తిసురేష్ సినిమా

'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హెూమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జస్ట్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక సుహాస్ పక్కన 'ఉప్పు కప్పురంబు' మూవీ ఇప్పటికే కన్ఫామ్ అయిన సంగతి తెలిసిందే. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుని 'మహానటి'గా కీర్తించబడుతోన్న కీర్తి సురేష్ ఇకపై కమర్షియల్ బాటలో నడుస్తూ గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతోందట. చాలామంది హీరోయిన్లు కెరీర్ తొలినాళ్లలో గ్లామర్ పాత్రలు చేసి పెళ్లి తర్వాత హెూమ్లీగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. కీర్తి మాత్రం ఇన్నాళ్లూ కాస్త పద్ధతిగా కనిపించి పెళ్లి తర్వాత గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి తెగ కష్టపడుతోంది. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.

## కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే




బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

## వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా



ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463